# లోకల్ ఫ్లేవర్‌కు గ్లోబల్ టచ్ ఇద్దాం




సదస్సు ప్రారంభంలో పాల్గొన్న మంత్రి జగదీశ్ శెట్టర్ తదితరులు

● మంత్రి జగదీశ్ శెట్టర్

**బెంగళూరు, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి):** పారిశ్రామిక రంగంలో లోకల్ ఫ్లేవర్‌కు ప్రాధాన్యత ఇస్తూనే అంతర్జాతీయ స్థాయిలో పోటీ పడేలా గ్లోబల్ టచ్ కూడా ఇవ్వనున్నట్టు భారీ పరిశ్రమల శాఖ మంత్రి జగదీశ్ శెట్టర్ పేర్కొన్నారు. నగరంలో ప్యాలెస్ మైదానంలో మంగళవారం జీఎస్ 2019 సదస్సును ఆయన లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ రాష్ట్రంలో 9 జిల్లాల్లో ఉత్పాదనా క్లస్టర్‌లను ఏర్పాటు చేశామన్నారు. పారిశ్రామిక రంగానికి ఊతమిచ్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి టి.ఎం.విజయభాస్కర్ సమావేశం గురించి మాట్లాడుతూ సదస్సు విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ఐదు కేంద్ర పాలిత ప్రాంతాలతోపాటు రాష్ట్రం నలుమూలలనుంచి 211మంది ఎగ్జిబిటర్‌లు ఈ సేవా సదస్సులో పాల్గొనబోతున్నారని వీటి గరిష్ఠ ప్రయోజనాలను మనం అందుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. 55 దేశాలనుంచి ప్రతినిధులు సదస్సులో పాల్గొంటున్నారు. సదస్సులో సిఐఐ కర్ణాటక శాఖ అధ్యక్షుడు అమన్ చౌదరి, కొలంబియా ఏషియా ఛైర్మన్ డా.నందకుమార్ జయరాం, ఇన్నోమంత్రా కన్సల్టింగ్ సీఈఓ లోకేశ్ వెంకటేస్వామి, ప్రఖ్యాత సంగీత దర్శకుడు రికీతేజ్, నారాయణ హెల్త్ సిటీ ఛైర్మన్ డా.దేవి శెట్టి, ప్రెస్టీజ్ గ్రూప్ ఛైర్మన్ ఇర్ఫాన్ రజాక్ తదితరులు పాల్గొన్నారు. అంతర్జాతీయ స్థాయిలో సేవల రంగంలో చోటు చేసుకుంటున్న పరిణామాలపై దృష్టి సారించనుంది.